షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL/2023/89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 333 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 14 జనవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 333 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 21 October 2024 PAGES : 8 PRICE : 5/-




**పాఠకులకు ప్రకటనకర్తలకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు**

పండుగ సందర్భంగా నేడు కార్యాలయానికి సెలవు కావున రేపు (బుధవారం) సంచిక వెలువడదు పునర్దర్శనం గురువారం

## కొచ్చిన్ తరహాలో మామునూరు

# ఎయిర్ పోర్టు!

- ఈ ఏడాది నుంచే రాకపోకలు!
- వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్‌పై అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచనలు
- ఈ ఏడాదిలోనే దేశీయ విమానాలు నడిచేలా నిర్మాణం
- డిసెంబరులోగా పూర్తి చేసి దేశీయ విమానాల రాకపోకలను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా కసరత్తు



హైదరాబాద్

వరంగల్ మామునూరు ఎయిర్ పోర్ట్‌లో తొలి దశను డిసెంబరులోగా పూర్తి చేసి దేశీయ విమానాల రాకపోకలను ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వేగంగా కసరత్తు చేస్తోంది. నిత్యం ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ క్షేత్ర స్థాయిలో జరుగుతున్న పనులపై ఆరా తీస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లో జరిగిన విమానాశ్రయ భూ సేకరణ, ఇతర ప్రణాళికలపై వరంగల్ జిల్లా కలెక్టరు సత్య శారదతో పాటు ఇతర అధికారులకు ఈ మేరకు దిశానిర్దేశం చేశారు. కేరళ రాష్ట్రంలోని ప్రఖ్యాత కొచ్చి అంతర్జాతీయ విమానశ్రయాన్ని అధ్యయనం చేసి అక్కడి వసతులను - మిగతా 3లో



గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో

## 60 శాతం మంది పాకిస్తానీయులే

- ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది
- హింసను ప్రేరేపించేందుకు పాకిస్తాన్ పాత్ర ఏంటో ఈ చర్యతో తెలిసి పోతుంది
- పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారు
- ఈ ఉగ్రవాదుల్లో 80 శాతం మంది పాకిస్తానీలు ఉన్నారు



రైతులకు గుడ్ న్యూస్..

## వచ్చే నెల ఖాతాల్లోకి రూ.10 వేలు

- ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వార్షికంగా వచ్చే మొత్తం పెరుగుతుందని అంచనా
- పలు వర్గాల సమాచారం ప్రకారం రైతులకు చెల్లించే వార్షిక మొత్తం రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెరుగుతుంది
- బడ్జెట్ మొదటి రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.



## ప్రారంభమైన మహా కుంభమేళా

- త్రివేణి సంగమం వద్ద తొలి రోజు 50 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు
- ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం
- కుంభమేళా ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి జరుగుతుంది
- అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా.

## మన్నె గూడెం గ్రామంలోకి ఆహ్వానం పలుకుతున్న అతి పెద్ద ముగ్గు





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 13**

జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ మేడి పల్లి మండలం దమ్మన్నపేట భీమారం మండలం మన్నె గూడెం గ్రామ రహదారి పై డాక్టర్ కట్కం నరహరి కి చెందిన సరస్వతి అగ్రికల్చరల్ ఫామ్ హౌస్ గేటు ముందు గ్రామంలోకి ఆహ్వానం పలుకుతు వేసిన అతి పెద్ద ముగ్గు కోరుట్ల రహదారి వెంట వచ్చి వెళ్ళే వారిని మంత్రముగ్ధులను చేస్తూ ముగ్గు చూపరుల మనసు దోచుకుంటుంది. గత పది సంవత్సరాల క్రితం డాక్టర్ నరహరి సతీమణి కీ శే సరస్వతి మొదటి సారిగా ఫామ్ హౌస్ గేటు ముందు ముగ్గు వేయడం ప్రారంభించారు. దానిని వారి కోడళ్ళు రాఘవి, సరిత లు కొనసాగిస్తూ ప్రతి ఏడాది సంక్రాంతికి ఒక్కరోజు ముందు గా భోగి రోజున ముగ్గు వేయడం ఆనవాయితీగా పెట్టుకున్నారు. అలాగే ఈ సంవత్సరం కూడా సోమవారం రోజున ఇలా అతి పెద్ద ముగ్గు వేశారు ఈ ముగ్గును మన్నె గూడెం నుండి దమ్మన్నపేట మీదుగా కోరుట్ల వెళ్లే వారు పలువురు ఇంత పెద్ద ముగ్గు వేసిన రాఘవి, సరిత లను అభినందిస్తున్నారు.

## తెలంగాణ తెలుగుదేశం పార్టీలో నిజామాబాదు ఆర్మూర్‌ల నుండి భారీగా చేరికలు



**షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో రాము అల్లాడి హైదరాబాదు జనవరి 13** తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఆర్మూర్ మున్సిపాలిటీ 26 వ డివిజన్ కౌన్సిలర్ ఎస్ ఆర్ రమేష్, బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ టికెట్ ఇవ్వకపోయినా ఇండిపెండెంట్ గా పోటీ చేసి కౌన్సిలర్ గా భారీ మెజారిటీ తో గెలిచినారు నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ దేగాం యాదా గౌడ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విధి విధానాలు చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి నచ్చి చంద్రబాబు నాయుడు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు

నిజామాబాద్ పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీలోకి పలువురిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు

ఈ కార్యక్రమంలో బాల్కొండ నియోజకవర్గం అంబికా లింగం, ఆర్మూర్ నియోజక వర్గం నుండి గడ్డం ప్రభాకర్, మహిళ నాయకులు బిందు, రషీదా, తదితరులు పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, రెంజర్ల సురేష్, అంబిక సత్యనారాయణ, బొబ్బ నరసింహ, కల్లెడ గంగాధర్, గడ్డం ప్రభాకర్, చిలుక సత్యనారాయణ, అంబిక లింగం, శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, పసుల రాజు, అర్సపల్లి అశోక్, పురుషోత్తం, గంగోని రాజేశ్వర్, పోశెట్టి, అక్తర్ బేగం, రమేష్, బిందు, రమ్య, రషీదా బేగం, దేవి బాబు, అజీసుద్దీన్, రమణ తదితరులు పాల్గొన్నారు.



## ఆ పథకం అమలు చేయకపోతే కూలీలు తిరగబడుతారు

- తస్మాత్ జాగ్రత్త..! రేవంత్‌ను హెచ్చరించిన హరీశ్‌రావు
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వ్యవసాయ కూలీలందరికి వర్తింపజేయాలని
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అంటే దళిత గిరిజన రైతులకు శఠగోపం పెట్టడమేనా..?

# క్రౌడ్ ఫండింగ్‌తో అతిషీ క్యాంపెయిన్

**న్యూఢిల్లీ :** పోలింగ్ గడువు సమీపిస్తుండడంతో దేశ రాజధానిలో అసెంబ్లీ ఎన్నికల వేడి తారాస్థాయికి చేరుకుంటోంది. అన్ని పార్టీలు ఎన్నికల ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. ప్రధాన పోటీ అధికార ఆమ్ ఆద్మీ పార్టీ, ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ మధ్యే ఉంది. కాంగ్రెస్ కూడా ఒంటరిగా బరిలోకి దిగడంతో త్రిముఖ పోటీ తలెత్తడం ఖాయం. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరి 5న జరుగుతాయని తెలిసిందే. అదే నెల 8న ఓట్ల లెక్కింపు జరుగుతుంది. ఈ నెల 10న గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయబడింది. ఆ రోజు నుంచి నామినేషన్లు దాఖలు చేయవచ్చు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి ఈ నెల 17 చివరి తేదీ. ఈ పరిస్థితుల మధ్య ముఖ్యమంత్రి అతిషి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ప్రచార ఖర్చుల కోసం ఆమె కొత్త కాన్సెప్ట్‌తో ముందుకు వచ్చారు. క్రౌడ్ ఫండింగ్ ద్వారా నిధులు సేకరించాలని ఆమె నిర్ణయించింది. ఆమె ఈ ఉదయం తన నియోజకవర్గంలో క్రౌడ్ ఫండింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషికి క్రౌడ్ ఫండింగ్ కింద కేవలం 4 గంటల్లోనే 11 లక్షల రూపాయలకు పైగా విరాళాలు అందాయి. 190 మంది అతిషికి రూ.11 లక్షల 2 వేల 606 విరాళంగా ఇచ్చారు. అతిషి ఉదయం 10 గంటలకు క్రౌడ్ ఫండింగ్ కోసం విజ్ఞప్తి చేశారు. కల్కాజీ నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయడానికి అతిషి రూ.40 లక్షల క్రౌడ్ ఫండింగ్ కోసం ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు డబ్బు అవసరమని అతిషి చెప్పింది. ఎన్నికల్లో పోటీ చేయడానికి నాకు రూ.40 లక్షలు కావాలి. నా క్రౌడ్ ఫండింగ్ ప్రచారానికి మద్దతు ఇవ్వండి. మేము పారిశ్రామికవేత్తల నుండి విరాళాలు తీసుకోబోమని అతిషి చెప్పారు. మేము ప్రజల నుండి వచ్చే విరాళాలతో ఎన్నికల్లో పోటీ చేస్తామని ప్రకటించారు. అతిషి జీబిష్ప్రతిబష్ప్రతి. జీజీఏజీజీటఎతిజూజీతీబిఎ. నీతీణ అనే లింక్‌ను




విడుదల చేస్తూ.. ఒక నాయకుడు ప్రజా విరాళాలతో ఎన్నికల్లో పోటీ చేస్తే, ఏర్పడిన ప్రభుత్వం అతని కోసం పనిచేస్తుందని, అతను పారిశ్రామికవేత్తల నుండి డబ్బు తీసుకొని పోటీ చేస్తే, అది అతనికి పని చేస్తుందని అన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఏర్పడినప్పటి నుండి ఢిల్లీలోని సామాన్య ప్రజలు ఆమ్ ఆద్మీ పార్టీకి మద్దతు ఇవ్వడానికి, ఎన్నికల్లో పోటీ చేయడానికి విరాళాలు ఇచ్చారని అతిషి విలేకరుల సమావేశంలో అన్నారు. 2013లో కూడా ప్రజలు ఎన్నికల్లో చిన్న చిన్న విరాళాలు ఇచ్చారు. 2013లో తను మొదటి ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు ఇంటింటికి వెళ్లానన్నారు. ప్రజలు అప్పుడు 10 రూపాయలు, 50 రూపాయలు, 100 రూపాయల ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ నిజాయితీగల రాజకీయాలు పెద్ద వ్యాపారవేత్తల నుండి విరాళాలు తీసుకోకపోవడం వల్లే సాధ్యమయ్యాయని ఆయన అన్నారు. వ్యాపారవేత్తల నుండి డబ్బు తీసుకున్న పార్టీలు, ఆ తర్వాత వారి ప్రభుత్వాలు వ్యాపారవేత్తల కోసం పనిచేస్తాయన్నారు. బిజెపి జాబితాకు సంబంధించి రెండు విషయాలు వెలుగులోకి వస్తున్నాయని అతిషి అన్నారు. ఎన్నికల్లో పోటీ చేయడానికి బిజెపికి అభ్యర్థి లేరు. లేకపోతే ఎందుకు అంత సమయం తీసుకుంటుంది. బిజెపి సీనియర్ నాయకులు ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధంగా లేరని వినిపిస్తోందన్నారు.

# ప్రారంభమైన మహా కుంభమేళా

**లక్నో :** ఉత్తరప్రదేశ్‌లో మహా కుంభమేళా ప్రారంభమైంది. తొలి రోజు ఉదయం గంగా యమునా సరస్వతి నదులు కలిసిన త్రివేణి సంగమం వద్ద దాదాపు 50 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేశారు. ప్రపంచంలోనే అత్యధిక మంది సమ్మేళనమైన కార్యక్రమంగా ఈ మహా కుంభమేళా రికార్డుల్లోకి ఎక్కనుంది. ఈ కుంభమేళాకు దాదాపుగా 45 కోట్ల మందికిపైగా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు. ఇది అమెరికా, రష్యా దేశాల జనాభా కంటే కూడా ఎక్కువ కావడం గమనార్హం. కుంభమేళా ప్రతి పన్నేండేళ్లకు ఒకసారి జరుగుతుంది. అయితే ఇప్పుడు జరిగేది మహా కుంభమేళా. ఈ మహా కుంభమేళా 144 ఏళ్లకు ఒకసారి జరుగుతుంది. ఇవాళ ప్రారంభమైన కుంభమేళా ఫిబ్రవరి 26 వరకు కొనసాగనుంది. ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ సర్కారును ఆర్థికంగా ఎంతో బలోపేతం చేయనుంది. ఈ 45 రోజుల మహా కుంభమేళా నిర్వహణ కోసం యూపీ సర్కారు రూ.7 వేల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. అయితే మహా కుంభమేళాకు రూ.7 వేల కోట్లు ఖర్చు చేస్తే.. యూపీకి ఆదాయం రూపంలో దాదాపు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉన్నదని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ భక్తులు 45 కోట్ల మంది రాకపోయినా 40 కోట్ల మందే వచ్చినా.. ఒక్కో భక్తుడు రూ.5 వేల చొప్పున ఖర్చు చేసినా రాష్ట్రానికి రూ.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నదని వారు చెబుతున్నారు. ఇక భక్తులు రూ.10 వేల చొప్పున ఖర్చు చేస్తే మొత్తం రూ.4 లక్షల కోట్ల ఆదాయం సమకూరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని తెలిపారు. కాగా 2019లో జరిగిన అర్ధ కుంభమేళా ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం సమకూరినట్లు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్ చెప్పారు. ఆ కుంభమేళాకు 24 కోట్ల మంది భక్తులు వచ్చారు. ఐదేళ్ల క్రితం 24 కోట్ల మంది భక్తులు వస్తేనే రూ.1.2 లక్షల కోట్ల ఆదాయం వచ్చినప్పుడు.. ఈసారి 40 కోట్ల మంది కంటే ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున రూ.2 లక్షల కోట్ల ఆదాయం రావడం అసాధ్యమేమీ కాదని ఎక్స్‌పర్ట్స్ చెబుతున్నారు

**45 రోజుల వేడుక..**

**రూ. 2,00,000 లక్షల కోట్ల బిజినెస్..**

ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఈరోజు (జనవరి 13) నుంచి మహా కుంభమేళా 2025 ప్రారంభమైంది. ఈ సందర్భంగా సంగమ పవిత్ర జలాల్లో స్నానం చేసేందుకు కోట్లాది మంది భక్తులు ప్రయాగ్ రాజ్ చేరుకుంటున్నారు. ఈ సందర్భంగా గంగా, యమున, సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో స్నానం ఆచరించి, పూజలు చేస్తే మంచి జరుగుతుందని భక్తుల నమ్మకం. దీంతో కుంభమేళాలో



పాల్గొనేందుకు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల నుంచి భక్తులు తరలివస్తున్నారు.

**నాలుగు ప్రధాన**

కుంభమేళా భారతదేశంలోని నాలుగు ప్రధాన పవిత్ర స్థలాలలో జరుగుతుంది. హరిద్వార్ (ఉత్తరాఖండ్), ఉజ్జయిని (మధ్యప్రదేశ్), నాసిక్ (మహారాష్ట్ర), ప్రయాగ్‌రాజ్ (ఉత్తర్ ప్రదేశ్). ఈ సంవత్సరం ప్రధాన అమృత స్నానాలు జనవరి 14 (మకర సంక్రాంతి), జనవరి 29 (మౌని అమావాస్య), ఫిబ్రవరి 3 (బసంత్ పంచమి), ఫిబ్రవరి 12 (మాఘి పూర్ణిమ), ఫిబ్రవరి 26 (మహాశివరాత్రి) తేదీలలో ఉంటాయి.

**రూ. 2 లక్షల కోట్లు ఉంటుందని అంచనా**

దీంతో ఈ సంవత్సరం మహా కుంభమేళాకు 40 కోట్లకు పైగా భక్తులు హాజరవుతారని అంచనా. ఇది అమెరికా, రష్యా మొత్తం జనాభా కంటే ఎక్కువ కావడం విశేషం. ఈ మహా కుంభమేళా నిర్వహణ కోసం ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం 7,000 కోట్ల రూపాయలకు పైగా బడ్జెట్‌ను కేటాయించింది. ఫిబ్రవరి 26 వరకు కొనసాగే ఈ మహా కుంభమేళా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు కూడా శుభప్రదం అవుతుంది. ఈ మహా కుంభమేళా కారణంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఖజానాకు భారీగా నిధులు వచ్చే అవకాశం ఉంది. ఆర్థిక నిపుణుల అభిప్రాయం ప్రకారం మహా కుంభమేళా 2025 ద్వారా ఉత్తరప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు రూ.2 లక్షల కోట్లు వచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.

**పెరగనున్న యూపీ జీడీపీ**

ఇక్కడికి వచ్చే ప్రతి భక్తుడు సగటున రూ. 5,000 ఖర్చు చేస్తే, ఈ కార్యక్రమం నుంచి వచ్చే మొత్తం ఆదాయం రూ.2 లక్షల కోట్లు అవుతుందని అంచనా. కొన్ని అంచనాల ప్రకారం భక్తుల తలసరి వ్యయం రూ. 10,000 వరకు చేరవచ్చని చెబుతున్నారు. అయితే అయితే మొత్తం ఆర్థిక ప్రభావం రూ. 4 లక్షల కోట్లకు చేరుకుంటుందని చెబుతున్నారు. దీంతో యూపీ జీడీపీ 1 శాతానికి పైగా పెరుగుతుందని అంచనా. అయితే 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన అర్ధ కుంభమేళా ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.1.2 లక్షల కోట్లు వచ్చిందని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఇటీవల అన్నారు. ఈసారి మహా కుంభమేళాకు 40 కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. దీంతో ఈసారి మరింత ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

**వివిధ వ్యాపారాల నుంచి ఎంత ఆదాయం**

కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (%జూ×ఱ%) ప్రకారం మహా కుంభమేళా నుంచి వివిధ పరిశ్రమలు ప్రయోజనం పొందుతాయని భావిస్తున్నారు. ప్యాకేజ్డ్ ఫుడ్స్, వాటర్, బిస్కెట్లు, జ్యూస్‌లు, ఇతర ఆహార పదార్థాల వ్యాపారం దాదాపు రూ.20,000 కోట్ల టర్నోవర్‌ను సృష్టిస్తుందని అంచనా. దీంతోపాటు ప్రసాదం, మతపరమైన దుస్తులు, నూనె, దీపాలు, గంగా జలం, విగ్రహాలు, ధూపం కర్రలు, మతపరమైన పుస్తకాలు వంటి ఇతర ఉత్పత్తుల ద్వారా రూ. 20,000 కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉంది.

**ట్రావెల్ ప్యాకేజీలు..**

ఇది కాకుండా స్థానిక, అంతర్రాష్ట్ర సేవలు, సరుకు రవాణా, టాక్సీ సేవలను కలిగి ఉన్న రవాణా, లాజిస్టిక్స్ రంగం రూ. 10,000 కోట్లు రానుంది. టూర్ గైడ్‌లు, ట్రావెల్ ప్యాకేజీల వంటి పర్యాటక సేవల నుంచి కూడా రూ.10,000 కోట్ల ఆదాయాన్ని ఆర్జించే ఛాన్సుంది. తాత్కాలిక వైద్య శిబిరాలు, ఆయుర్వేద ఉత్పత్తులు, మందుల ద్వారా రూ.3,000 కోట్ల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తాయని అంచనా వేశారు. వినోదం, ప్రకటనలు, ప్రచార కార్యకలాపాల ద్వారా మరో రూ. 10,000 కోట్ల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తాయని అంచనా.

# బ్రాహ్మణ జంట నలుగురు పిల్లలను కంటే.. మధ్యప్రదేశ్ బోర్డు వినూత్న ఆఫర్..!

యువ బ్రాహ్మణ దంపతులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వ బోర్డు వినూత్న ఆఫర్ ఇచ్చింది. బ్రాహ్మణ యువ జంటలు నలుగురు పిల్లలను కంటే రూ.లక్ష బహుమతిగా ఇస్తామని ప్రకటించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన పరుశురామ్ కళ్యాణ్ బోర్డు అధ్యక్షుడు పండిట్ విష్ణు రజోరియా ఈ ప్రకటన చేశారు. రాష్ట్ర క్యాబినెట్ హెూదాలో ఉన్న ఆయన ఇలాంటి ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన బ్రాహ్మణ కమ్యూనిటీకి సంబంధించిన కార్యక్రమంలో రజోరియా మాట్లాడుతూ.. దేశంలో నాస్తికుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదని అన్నారు. మనం కుటుంబాలపై దృష్టి సారించకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. 'నాకు యువత మీద చాలా ఆశలు ఉన్నాయి. వయసుపైడిన వారిపై పెద్దగా ఆశలు పెట్టుకోలేం. జాగ్రత్తగా వినండి. భవిష్యత్ తరాన్ని రక్షించాల్సిన బాధ్యత మీపైనే ఉంది. యువత జీవితంలో సెటిలై ఒక సంతానంతో సరిపెట్టుకుంటున్నారు. ఇది పెద్ద సమస్య అయిపోయింది. ప్రతి జంట నలుగురు పిల్లలను కనాలని నేను మిమ్ములను కోరుతున్నా' అని రజోరియా సూచించారు. నలుగురు పిల్లలను కంటే ఆ బ్రాహ్మణ జంటకు పరుశురామ్ కళ్యాణ్ బోర్డు రూ.లక్ష బహుమతి ఇస్తుందని రజోరియా చెప్పారు. బోర్డు అధ్యక్షుడిగా తాను ఉన్నా లేకున్నా ఈ నగదు పురస్కారం ఇవ్వబడుతుందని అన్నారు. యువత చాలా మంది పిల్లల చదువుల ఖర్చు భారీగా ఉంటుందని చెబుతున్నారని, ఏదోలా



పిల్లలను చదించుకోవాలని, ఖర్చు భయంతో పిల్లలను కనడం ఆపవద్దని సూచించారు. అలా చేస్తే దేశం పూర్తిగా నాస్తికుల చేతుల్లోకి వెళ్లిపోతుందని చెప్పారు. అనంతరం రజోరియా ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడుతూ.. ఈ ప్రకటన పూర్తిగా తన వ్యక్తిగతమని, ఈ ప్రకటనతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. బ్రాహ్మణ కులానికి సంబంధించిన కార్యక్రమంలో తాను ఈ ప్రకటన చేశానని చెప్పారు. పిల్లలను చదివించడం, ఉన్నత స్థానాలకు చేర్చడం బ్రాహ్మణ సమాజానికి పెద్ద కష్టమేమీ కాదని అన్నారు.

## యువ బ్రాహ్మణ దంపతులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వ బోర్డు వినూత్న ఆఫర్

**నలుగురు పిల్లలను కంటే రూ.లక్ష బహుమతి**

**భోపాల్ :** యువ బ్రాహ్మణ దంపతులకు మధ్యప్రదేశ్ ప్రభుత్వ బోర్డు వినూత్న ఆఫర్ ఇచ్చింది. బ్రాహ్మణ యువ జంటలు నలుగురు పిల్లలను కంటే రూ.లక్ష బహుమతిగా ఇస్తామని ప్రకటించింది. మధ్యప్రదేశ్‌కు చెందిన పరుశురామ్ కళ్యాణ్ బోర్డు అధ్యక్షుడు పండిట్ విష్ణు రజోరియా ఈ ప్రకటన చేశారు. రాష్ట్ర క్యాబినెట్ హోదాలో ఉన్న ఆయన ఇలాంటి ప్రకటన చేయడం చర్చనీయాంశంగా మారింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన బ్రాహ్మణ కమ్యూనిటీకి సంబంధించిన కార్యక్రమంలో రజోరియా మాట్లాడుతూ.. దేశంలో నాస్తికుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతున్నదని అన్నారు. మనం కుటుంబాలపై దృష్టి సారించకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. 'నాకు యువత మీద చాలా ఆశలు ఉన్నాయి. వయసుపైడిన వారిపై పెద్దగా ఆశలు పెట్టుకోలేం. జాగ్రత్తగా వినండి. భవిష్యత్ తరాన్ని రక్షించాల్సిన బాధ్యత మీపైనే ఉంది. యువత జీవితంలో సెటిలై ఒక సంతానంతో సరిపెట్టుకుంటున్నారు. ఇది పెద్ద సమస్య అయిపోయింది. ప్రతి జంట నలుగురు పిల్లలను కనాలని నేను మిమ్ములను కోరుతున్నా' అని రజోరియా సూచించారు. నలుగురు పిల్లలను కంటే ఆ బ్రాహ్మణ జంటకు పరుశురామ్ కళ్యాణ్ బోర్డు రూ.లక్ష బహుమతి ఇస్తుందని రజోరియా చెప్పారు. బోర్డు అధ్యక్షుడిగా తాను ఉన్నా లేకున్నా ఈ నగదు పురస్కారం ఇవ్వబడుతుందని అన్నారు. యువత చాలా మంది పిల్లల చదువుల ఖర్చు భారీగా ఉంటుందని చెబుతున్నారని, ఏదోలా పిల్లలను చదించుకోవాలని, ఖర్చు భయంతో పిల్లలను కనడం ఆపవద్దని సూచించారు. అలా చేస్తే దేశం పూర్తిగా నాస్తికుల చేతుల్లోకి వెళ్లిపోతుందని చెప్పారు. అనంతరం రజోరియా ఓ జాతీయ ఛానెల్‌తో మాట్లాడుతూ.. ఈ ప్రకటన పూర్తిగా తన వ్యక్తిగతమని, ఈ ప్రకటనతో ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదని అన్నారు. బ్రాహ్మణ కులానికి సంబంధించిన కార్యక్రమంలో తాను ఈ ప్రకటన చేశానని చెప్పారు. పిల్లలను చదివించడం, ఉన్నత స్థానాలకు చేర్చడం బ్రాహ్మణ సమాజానికి పెద్ద కష్టమేమీ కాదని అన్నారు.

## రైతులకు గుడ్ న్యూస్.. వచ్చే నెల ఖాతాల్లోకి రూ.10 వేలు



వచ్చే ఫిబ్రవరి 1న కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పూర్తి బడ్జెట్లో రైతులకు గుడ్ న్యూస్ రాబోతుంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద వార్షికంగా వచ్చే మొత్తం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. పలు వర్గాల సమాచారం ప్రకారం రైతులకు చెల్లించే వార్షిక మొత్తం రూ.6,000 నుంచి రూ.10,000 వరకు పెరుగుతుందని చెబుతున్నారు. దీంతో ఈ పథకంలో నమోదు చేసుకున్న రైతులందరూ దీని ప్రయోజనాన్ని పొందనున్నారు. బడ్జెట్ మొదటి రోజు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ విషయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది.

**ఫిబ్రవరి మొదటి వారంలో..**

అయితే దీని గురించి అధికారికంగా ఎవరూ ప్రకటించలేదు. కానీ పెంచే ఛాన్స్ ఉందని అంటున్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి ఒక్కొక్కటి రూ. 2,000 చొప్పున మూడు వాయిదాలలో రూ. 6,000 అందిస్తుంది. ప్రతి వాయిదా చెల్లింపుల మధ్య నాలుగు నెలల అంతరం ఉంటుంది. తదుపరి విడత డబ్బును ఫిబ్రవరి మొదటి వారంలో విడుదల చేసే అవకాశం ఉంది. ఈ క్రమంలో బడ్జెట్లో ఈ మొత్తం పెంచిన తర్వాత, పెరిగిన మొత్తం చెల్లిస్తారా లేదా పాత వాయిదా వస్తుందా అని రైతులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

**వీరికి ఎంతో ఉపయోగం..**

తాజా సమాచారం ప్రకారం రైతుల %వ-ఖీజ% (ఎలక్ట్రానిక్ కేవైసి) పూర్తి చేసుకున్న వారికే పథకంలో ప్రయోజనం లభిస్తుంది. %వ-ఖీజ% పూర్తి చేయని రైతులు ఈ పథకం ప్రయోజనాలు పొందలేరు. అయితే గతంలో రైతులు ఏడాదికి రూ. 6 వేలను మూడు వాయిదాలను పొందుతారు. ఇప్పుడు పెంచనున్న రూ.10 వేల మొత్తాన్ని మూడు వాయిదాలలో ఎలా చెల్లిస్తారని పలువురు రైతులు ప్రశ్నిస్తున్నారు. ఈ పథకం కింద అందించే మొత్తం రూ.10,000 అందిస్తే రైతులకు వ్యవసాయ పనులు, కూలీలకు, కరెంట్ సహా ఇతర ఖర్చులకు ఈ నిధులను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా చిన్న రైతులకు ఈ మొత్తం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నిధులు రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయని చెప్పవచ్చు.

**పీఎం కిసాన్ నిధి పథకం**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం 2018 డిసెంబర్ 1న ప్రారంభించింది. ఈ పథకం కింద రైతులకు ఆర్థిక సహాయం అందించడం లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా చిన్న, మధ్య తరహా రైతులకు సహాయం అందించడమే ఈ పథకపు ప్రధాన ఉద్దేశం. 18వ విడత విడుదలతో దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతులు %ూవీ-ఖ×ూూచీ% పథకం కింద రూ. 3.45 లక్షల కోట్లు అందుకున్నారు. ఈ ఏడాది 19వ విడత నిధులు విడుదల చేయనున్నారు.

## గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో 60 శాతం మంది పాకిస్తానీయులే



**న్యూఢిల్లీ :** గతేడాది హతమైన ఉగ్రవాదుల్లో 60 శాతం మంది పాకిస్తాన్ సంతతికి చెందిన వారేనని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. హింసను ప్రేరేపించేందుకు పాకిస్తాన్ పాత్ర ఏంటో ఈ చర్యతో తెలిసి పోతుందన్నారు. జనవరి 15వ తేదీన ఆర్మీ డే సందర్భంగా ఆర్మీ చీఫ్ జనరల్ ఇవాళ మీడియాతో మాట్లాడారు. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లో హింసను ప్రేరేపిస్తున్నారని తెలిపారు. ఉగ్రవాద చర్యలను నిరోధించేందుకు గతేడాది 15 వేల మంది సైనికులను చేర్చుకుకోవడంతో ఎంతో దోహదపడిందని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో పర్యాటకం అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ఉగ్రవాదులు తమ చర్యలను వేగం చేశారు. ఈ ఉగ్రవాదుల్లో 80 శాతం మంది పాకిస్తానీలు ఉన్నారని, గతేడాది 60 శాతం మందిని అంతమొందించామని తెలిపారు. ఇక భారత్, చైనా సైన్యాల మధ్య విశ్వాసాన్ని పునరుద్ధరించడానికి ప్రయత్నాలు అవసరమని పేర్కొన్నారు. సరిహద్దుల్లో ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సరిహద్దుల్లో మౌలిక సదుపాయాలు పెంచడం, కెపబిలిటీ డెవలప్‌మెంట్‌పై దృష్టి సారించామని తెలిపారు. చొరబాటు ప్రయత్నాలను అడ్డుకుంటున్నామని ఆర్మీ చీఫ్ స్పష్టం చేశారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు

రాజకీయాల్లో హుందాగా ఉండాలి

జగిత్యాల ఎమ్మెల్యే పై దాడి హేయనీయమైన చర్య

దాడిని ఖండించిన హుజురాబాద్ కాంగ్రెస్ శ్రేణులు




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ రూరల్ ప్రతినిధి జనవరి 13** సహచర జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పట్ల బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రవర్తించిన తీరు హేయమైన చర్య అని హుజురాబాద్ కాంగ్రెస్ శ్రేణులు అన్నారు. ఈ మేరకు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితెల ప్రణవ్ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో అతని పై ఫిర్యాదు చేశారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన సమీక్షా సమావేశంలో మంత్రులు, ఎమ్మెల్యేల పట్ల కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు,వాడిన పదజాలం సరిగా లేదని ప్రజా సమస్యల పట్ల నిర్వహిస్తున్న సభలో గందరగోళం సృష్టించి ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందకుండా చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట ప్రకారం అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుపతి, మండల అధ్యక్షుడు కిరణ్, హనుమాన్ దేవస్థాన చైర్మన్ కొలిపాక శంకర్,మహిళా అధ్యక్షురాలు పుష్పలత, మండల అధ్యక్షురాలు లావణ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్ కిరణ్ రెడ్డి ,సదానందం, తిరుపతి, బాబు, నరేష్ మైనారిటీ సెల్ టౌన్ అధ్యక్షుడు అఫ్సర్ ,సీనియర్ నాయకులు బాబు,నరేష్, కిరణ్ రెడ్డి, పోషయ్య, నరసింహ రెడ్డి, చాంద్ పాషా, ఖాలిద్, ఉప్పు శ్రీను, కొక్కుల రవిందర్, అలీం మల్లిక, అనిల్, వినోద్, సాంబయ్య, ఐలయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్కే ఎం ఆధ్వర్యంలో నేషనల్

# పాలసీ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్ కాపీల దగ్ధం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు రైల్వే గేట్ సమీపంలో మోడీ ప్రభుత్వ కార్పోరేట్ నేషనల్ పాలసీ ఫ్రేమ్ వర్క్ ఆన్ అగ్రికల్చర్ మార్కెటింగ్ కాపీలను జాతీయ కమిటీ పిలుపు మేరకు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కే ఎం) ఆధ్వర్యంలో సోమవారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి రాజయ్య రైతు సంఘం రాష్ట్ర నాయకులు మంగ నరసింహులు తెలంగాణ రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కేమిడి ఉప్పలయ్య లు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ప్రతిపాదన మొత్తం కార్పోరేట్ అనుకూలంగా ఉందని అలాగే రైతు వ్యతిరేక దుష్ట డిజైన్ అని అభిప్రాయపడ్డారు. చారిత్రాత్మక రైతాంగ ఉద్యమాలచే తిరస్కరించబడిన వాటిని మోడీ పాలనలో బలవంతంగా ఉపసంహరించబడిన మూడు పాత నల్ల వ్యవసాయ చట్టాలను తిరిగి తీసుకురావడం బ్యాక్ డోర్ వ్యూహం అని ఆరోపించారు. ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని రైతులతో ప్రధాన మంత్రి చర్చించాలని డిమాండ్ చేస్తూ 76 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ట్రాక్టర్ వాహన మోటార్ సైకిల్ ప్రదర్శనలను జిల్లా కేంద్రంలో డివిజన్ స్థాయిలో నిర్వహించాలని ఎస్కే ఎం జాతీయ కమిటీ నిర్ణయం తీసుకుందని దీని విజయవంతం కోసం రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ సీత ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సోమయ్య కె అడవయ్య చిరబోయిన రాజయ్య బేజాడి కుమార్ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు పద్మ సుదర్శన్ పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్ ఏఐకేఎంఎస్ జిల్లా డివిజన్ నాయకులు చిరబోయిన కొమురయ్య మామిడాల బాల మల్లేష్ అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ని సన్మానించిన ఆర్ఎంపి పిఎం పి మండల అసోసియేషన్



**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 13:** మల్లాపూర్ మండల నూతన ఎస్సైగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కె రాజు ను సోమవారం రోజున ఆర్ఎంపి, పిఎంపి మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం మండల అధ్యక్షుడు లక్ష్మి నర్సయ్య మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఆర్ఎంపి పిఎంపీలు కూడా తమ వంతు బాధ్యతగా పోలీసులకు సహాయ సహకారాలు అందిస్తామని ఎస్సై కి తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మి నరసయ్య తో పాటు ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, క్యాషియర్ నరేందర్, మాజీ అధ్యక్షులు స్వామి, శంకర్, రాకేష్, రామకృష్ణ, రాజ గంగారం తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 13:**సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం నందు యూత్ కాంగ్రెస్ & కాలనీ యువకుల ఆధ్వర్యంలో మహిళమానులకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగిందని అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి రెడ్డి తెలిపారు. మొదటి బహుమతి రంగం నరసింహ్మా రెండవ బహుమతి రాజేష్, మూడవ బహుమతి జై కిసాన్ ఫర్టిలైజర్ స్పాన్సర్స్ గా ముందుకు వచ్చారని తెలిపారు.దీనితో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి జ్యోతి శరణ్య గెలుచు కోగా,రెండవ బహుమతి గాయత్రి, లక్ష్మి మూడవ బహుమతి సింధూర సిరి నాలుగో బహుమతి సంధ్య, సరిత ముగ్గుల పోటీలో బహుమతులు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాములు యాదవ్, నర్సింహ్మా ,గోపాల్,కాలనీ యువత పాల్గొన్నారు.

## కొలనుపాకలో పవర్ లూమ్

# చేనేత కళాకారుల పాలాభిషేకం



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 13:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో పవర్ లూమ్ (కార్మికులు) చేనేత కళాకారుల ఆధ్వర్యంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఐలయ్య చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి గుజ్జ అశోక్ హాజరై మాట్లాడుతూ చేనేత అభయహస్తం పథకం కింద సంక్షేమ పథకాలను ప్రకటించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. నేతన్నల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సానుకూలత వ్యక్తం చేయటాన్ని ఆహ్వానిస్తున్నట్టు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొలనుపాక పద్మశాలి సంఘం అధ్యక్షుడు నోముల వాసుదేవు ఆలేరు మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షుడు అమృతం నరసింహులు కోశాధికారి అంకం మల్లేశం కార్యవర్గ సభ్యులు మాదురి యాదగిరి మాదురి పుండరీకం పద్మశాలి సంఘం నాయకులు అంకం రాజయ్య భోగ సత్యనారాయణ సాంబార్ నవీన్ వల్లాల బాల నర్సయ్య బోడ సిద్దు నోముల శంకర్ నోముల శేఖర్ గంజి హనుమంతు మాదురి లక్ష్మయ్య గంజి నరేందర్ గంజి సతీష్ షనల్ల ఆంజనేయులు మంగళపల్లి జనార్ధన్ గంజి సుధాకర్ దుడుగు నాగరాజు వల్లాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చిట్టాపూర్ గ్రామంలో వెయ్యి

# గొంతులు - లక్ష డప్పులు సన్నాహక సదస్సు




**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 13:** ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో వెయ్యి గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి పిలుపునిచ్చిన సందర్భంగా కళాకారుల జిల్లా అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని చిట్టా పూర్ గ్రామంలో సోమవారం రోజున మాదిగ కుల సంఘం సభ్యులను కలిసి ఫిబ్రవరి 7న జరిగే కార్యక్రమానికి కుల సభ్యులు ప్రతి ఒక్కరు చంకన డప్పు వేసుకొని హైదరాబాదు రావాలని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీని వేయడం జరిగింది. 30 ఏళ్లుగా జరుగుతున్న సామాజిక న్యాయ పోరాటానికి మద్దతుగా నిలిచిన బిసి, ఓసి, ఎస్టి మేధావులకు కళాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎర్ర రమేష్, కోరుట్ల పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మోర్తాడ్ రాజశేఖర్, అంబేద్కర్ సంఘాల మేడిపల్లి మండల అధ్యక్షుడు బంగారు దీపక్, కోరుట్ల మండల మాదిగ కుల సంఘాల అధ్యక్షుడు ఎర్ర శంకర్, చిట్టా పూర్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ కడకుంట్ల సాయన్న, దొనిపాల నరేష్, తొర్తి హనుమంతు, కడకుంట్ల రాజం, తొర్తి హరీష్, సింగారపు అభిషేక్, మాదిగ కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బీజేపీ మహాదేవ్ పూర్ మండల అధ్యక్షునిగా రాం శెట్టి మనోజ్ నియామకం



**షణ్ముఖ వెలుగు మహాదేవ్ పూర్ ప్రతినిధి జనవరి 13:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవ్ పూర్ మండల కేంద్రానికి చెందిన రాం శెట్టి మనోజ్ ను బీజేపీ పార్టీ అధ్యక్షులుగా నియమించినట్లు జిల్లా ఎన్నికల అధికారి భూమన్న, బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్ రెడ్డి ప్రకటించారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన పిలువు మేరకు పార్టీని మండలం లో విస్తరింప చేసేందుకు రాం శెట్టి మనోజ్ కృషి చేసారని బీజేపీ సిద్ధాంతాల్ని ప్రధాని నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి పార్టీ ప్రతిష్టకు విశేష కృషి చేసారని గుర్తించిన అధిష్టానం అయన సేవలను మరింత ఉపయోగించుకునెందుకు బీజేపీ మండల పార్టీ అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మనోజ్ విద్యార్థి దశ నుండే అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో మండల జిల్లా రాష్ట్ర స్థాయి బాధ్యతలు నిర్వహించి కార్యక్రమాల్లో చురుకుగా పని చేసేవాడు గత నాలుగు సంవత్సరాల నుండి బిజెవైఎం మండల అధ్యక్షులుగా పని చేసి పార్టీ బలోపేతానికి కృషి చేసాడని తెలిపారు ఈ సందర్భంగా మనోజ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునిల్ రెడ్డి పెద్దపల్లి జిల్లా ఎన్నికల అధికారి భూమయ్య రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి మాజీ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్ నాయకులకు, బూత్ అధ్యక్షులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేశారు

## ఆర్ ఆర్ నగర్ లో ఘనంగా భోగి సంబరాలు



**షణ్ముఖ వెలుగు క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రతినిధి జనవరి 13:** తిమ్మాపూర్ 9వ వార్డు రోడ్డు నెంబర్ ఒకటి మరియు రెండు లో కాలనీ వాసులు యువకుల ఆధ్వర్యంలో పాత వస్తువులు పేర్చి భోగి మంటలు కాల్చి కాలనీ వాసులు సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఆర్ నగర్ యువత కాలనీ వాసులు పాల్గొన్నారు.

## వివేకానందుని బోధనలు సకల మానవాళికి శిరోధార్యం

... విద్యావేత్త బండి రాజుల శంకర్



**షణ్ముఖ వెలుగు ఆలేరు ప్రతినిధి జనవరి 13:** యువత వివేకానందుని బాటలో నడవాలని ఎస్ఆర్ కెవి ప్రధానాచార్య విద్యావేత్త బండి రాజుల శంకర్ అన్నారు. వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు వివేకానంద కూడలి లోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు యువకులు తమ శక్తిని మరచిపోయి బలహీనపడి నిర్వీర్యమౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిరికితనమును వీడి ధైర్యంతో ముందుకేగాలని బోధించిన వివేకానందుని మాటలను మరచిపోవద్దని గుర్తు చేశారు. విదేశీ భావజాలానికి బానిసలై దేశభక్తిని స్వాభిమానాన్ని వదలుకోవద్దన్న వివేకానందుని బోధనలు మనకు శిరోధార్యమని శంకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిలిగె శ్రీనివాస్ కటకం నాందేవ్ గంగేశ్ సృజన్ కామటికారి కృష్ణ నరేందర్ అనిల్ ఎస్ఆర్ కెవి పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్ ఆచార్యులు జూకంటి సిద్ధులు నారగోని భీమేశ్ బొడ్డు రమేశ్ గుగ్గిళ్ళ జయమ్మ మాడిశెట్టి వాణిశ్రీ కడారి పరమేశ్వరి కాయితి అన్నపూర్ణ అంబాల ప్రసన్నలక్ష్మి అప్పాల స్వరూప మైలబోయిన పావని ఆత్మకూరి దీపిక యెనగందుల కవిత యానాల సరస్వతి వంగపల్లి శ్వేత పిడిశెట్టి భవాని ఎం కృష్ణమూర్తి వేముల భవాని హేమలత మౌనిక విద్యార్థులు ద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు పడి పూజలో భక్తులు అధికంగా తరలి రండి

**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 13:** మకర సంక్రాంతి రోజున సాయంత్రం నాలుగు గంటలకు శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు శోభాయాత్ర నిర్వహిస్తున్నట్లు అనంతరం 6:30 నిమిషాలకు స్వామి వారికి అయ్యప్ప భక్తులచే పడిపూజ కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు ఎల్లారెడ్డి పేట సాయిబాబా దేవస్థానం కమిటీ వారు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆభరణాల ఊరేగింపు శోభాయాత్ర స్థానిక సిద్ది మద్దుల సంఘం వద్దనున్న హనుమాన్ ఆలయం నుండి ప్రారంభం అవుతుందని భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో సకాలంలో హాజరై శోభాయాత్ర లో పాల్గొని అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కావాల్సిందిగా సాయిబాబా ఆలయ కమిటీ వారు కోరారు.

## నారాయణపూరం లో వైభవంగా గోదా రంగనాధుల స్వామి కళ్యాణం



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 13:** ఎల్లారెడ్డి పేట మండలం నారాయణపురం గ్రామంలో గోదా రంగనాధుల స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా ఆలయ అర్చకులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని మాజీ జడ్పిటిసి చీటీ లక్ష్మణరావు మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు నంది కిషన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మర్రి శ్రీనివాస్ రెడ్డి, గన్నమనేని సుధాకర్ రావు, గడ్డం జితేందర్, గంట వెంకటేష్ గౌడ్, పందిర్ల లింగం గౌడ్, పందిర్ల పరశురామ్ గౌడ్, బండారి బాల్ రెడ్డి, గుర్రపు రాములు తదితరులు పాల్గొని దర్శించుకున్నారు.

## అవార్డు గ్రహీత కు సన్మానం



**షణ్ముఖ వెలుగు ఎల్లారెడ్డి పేట మండల ప్రతినిధి జనవరి 13:** పర్యావరణ ప్రేమికుడు దుంపెన రమేష్ స్వామి వివేకానంద ఐకాన్ అవార్డు పురస్కారం అందుకున్న సందర్భంగా ఆయన మిత్రులు ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన గుండాడి వెంకట్ రెడ్డి, నేవూరి వెంకట నరసింహారెడ్డి, సాన రవి, బొమ్మ కంటి అశోక్ గుప్తా లు కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో పర్యావరణం కాపాడాలని మొక్కలను పెంచుతూ కృషి చేసినందుకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ముగ్గుల పోటీని విజయవంతం చేయండి

**ముఖ్యఅతిథిగా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ బాబు**

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ ప్రతినిధి జనవరి 13:** కమలా పూర్ మండల కేంద్రం లోని పనగట్ల ప్రాంతంలో స్టార్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 14 వ తేదీ మంగళవారం రోజు సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్లు స్టార్ యూత్ అధ్యక్షులు కొంతం క్రాంతి కుమార్ తెలిపారు. మహిళలోని ప్రతిభను వెలికి తీసి సంక్రాంతి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకునేందుకే ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలలో విద్యార్థినిలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితెల ప్రణవ్ హాజరవుతున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు

## వీపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడలు ప్రారంభం



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 13:** శ్రీరంగాపురం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సోమవారం రోజు వెంకటాపూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ అతిథుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని,క్రీడాకారులు గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయికి మంచి ప్రదర్శనలు ఇచ్చి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బుక్క రాముడు,మాజీ ఉపసర్పంచ్ చంద్రుడు,శంకర్ నాయుడు, రాములు,రాజాగౌడ్,ధర్మన్న,స్వామి క్రికెట్ నిర్వాహక కమిటీ సభ్యులు,క్రీడాకారులు పాల్గొన్నారు.

## రంగనాథ స్వామిని దర్శించుకున్న ఎనుముల తిరుపతి రెడ్డి



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 13:** శ్రీరంగాపురం మండల కేంద్రంలోని రంగనాథ స్వామిని దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు ఎనుముల తిరుపతిరెడ్డి. ముందుగా ఆలయ సిబ్బంది తిరుపతి రెడ్డిని పూర్ణ కుంభంతో స్వాగతించి రంగనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ యావత్ రాష్ట్ర ప్రజానీకానికి సకల భోగ భాగ్యాలను, సుఖసంతోషాలను కలిగించాలని ఆ రంగనాథ స్వామిని కోరినట్లు తెలిపారు. రంగనాథ స్వామి దర్శనం కోసం విచ్చేసిన తిరుపతి రెడ్డిని శ్రీరంగాపూర్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నరేందర్ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది.

## మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**షణ్ముఖ వెలుగు శ్రీరంగాపురం ప్రతినిధి జనవరి 13:** శ్రీరంగాపురం మండల ప్రజలకు ఎమ్మెల్యే మేఘా రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన క్యాలెండర్ లను కాంగ్రెస్ కార్యకర్తలు శేరుపల్లి,నాగసానిపల్లి,జానంపేట గ్రామాల్లో ప్రజలకు అందజేశారు . ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మండల ఎస్సి ఉపాధ్యక్షులు కురుమన్న, శేరుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ మేకల వెంకటయ్య, నాగసానిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ మండగిరి చిన్న గోవిందు, జానంపేట గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉమర్ తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కౌశిక్ రెడ్డి కి కల్వకుంట్ల కుటుంబం పై

# ఉన్న ప్రేమ హుజురాబాద్ ప్రజల పై లేదు..ప్రణవ్

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పై దాడిని ఖండిస్తున్నా.
- హుజురాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడు.
- కౌశిక్ రెడ్డి తీరును కేటీఆర్,హరీష్ రావు సమర్థిస్తారా?
- ఇలాంటి గుండాయిజన్ని ప్రోత్సహిస్తుంది బిఆర్ఎస్ పార్టీ కాదా?
- కేటీఆర్,హరీష్ రావు మీ ఎమ్మెల్యేని మెంటల్ హాస్పిటల్ లో చేర్పించండి.
- నియోజకవర్గ అభివృద్ధిపై నీకు సోయి లేదు.
- ఫిరాయింపులపై మాట్లాడే అర్హత లేదు.
- మొగోడివైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చెయ్.పోటి చేస్తే ఎవరి సత్తా ఎంటో తెలుస్తది




**షణ్ముఖ వెలుగు హుజురాబాద్ టౌన్ ప్రతినిధి జనవరి 13** జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చేసిన దాడిని ఖండిస్తున్నట్లు, పదేళ్ల పాటు కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇలాంటి చిల్లర పనులు ఏరోజు చేయలేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. పార్టీ ఫిరాయింపులపై గగ్గోలు పెట్టే ఎమ్మెల్యే తను ఏ పార్టీ నుంచి ఫిరాయించి బిఆర్ఎస్ లో చేరాడో తెలుసుకోవాలని సూచించారు. సంవత్సరం గడుస్తున్నా కౌశిక్ రెడ్డికి అధికార మదం ఇంకా తగ్గలేదని దమ్ముంటే హుజురాబాద్ లో రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. ఈ సవాల్ స్వీకరించి ఎమ్మెల్సీగా,విప్ గా ఉన్న సమయంలో హుజురాబాద్ అభివృద్ధికి ఏం చేశారో,గడిచిన సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం అభివృద్ధి చేశామో ప్రజలకు వివరించి ఎన్నికలకు పోదామని తెలిపారు. ఎమ్మెల్యే పదవి పరువు తీస్తున్నాడని, చనిపోతా అంటే ఓట్లు వేసిన హుజురాబాద్ ప్రజల పరువు తీస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో హుజురాబాద్ నుండి ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఈ ప్రాంత పరువు నిలబెట్టే లా వ్యవహరించారే తప్ప ఇలాంటి చిల్లర పనులు చేసి హుజురాబాద్ పరువు తీయలేదని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ,ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో ప్రజా సమస్యల వినిపించాల్సిన కౌశిక్ రెడ్డి అధికారులతో,నాయకులతో గొడవలు పెట్టుకుని హుజురాబాద్ కు రావాల్సిన నిధులను కూడా రాకుండా చేస్తున్నాడని ఇలాంటి చర్యలు బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సమర్థిస్తుందా? అని ప్రశ్నించారు. హుజురాబాద్ లో గతంలో చెప్పినట్టుగా చివరి ఆయకట్టు వరకు తాము సాగునీరు అందిస్తామని దానికి కట్టుబడి ఉన్నామని ఇటీవలే కౌశిక్ రెడ్డి సొంత మండలమైన వీణవంక ప్రజలకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించామని గుర్తు చేశారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి సోషల్ మీడియాలో హైప్ అవ్వడానికి కౌశిక్ రెడ్డి చేస్తున్న చిల్లర ప్రయత్నాలు అన్ని ప్రజలు గమనిస్తున్నారని,కౌశిక్ రెడ్డి కేటీఆర్,హరీష్ రావు కు డ్రైవర్ ఆ లేక హుజురాబాద్ ప్రాంత ఎమ్మెల్యే నా అని ప్రశ్నించారు. కేటీఆర్,హరీష్ రావు ఇప్పటికైనా స్పందించి కౌశిక్ రెడ్డిని ఏదైనా మెంటల్ హాస్పిటల్ లో చేర్పించాలని కోరారు. బేషరతుగా తక్షణమే ఎమ్మెల్యే సంజయ్ కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## 1979-80 బ్యాచ్ పదవ తరగతి

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**ఎవ్వరు ఏ స్థితిలో ఉన్నా... ఎవ్వరు ఏ గమ్యం చేరినా... కలిమి లోనైనా లేమి లోనైనా కలకాలం కలిసుందామని ఒకరికొకరు చెప్పుకునే రోజు ఈ రోజు ఇదే ... ఇదే ... పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం “**



**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 13:** వరంగల్ జిల్లా ఖానా పురం మండల కేంద్రంలోని హైస్కూల్ నందు 1979 – 80 పదవ తరగతి బ్యాచ్ (46 ఏళ్ళ క్రితం ) పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఖానా పురం హైస్కూల్ నందు ఆదివారం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా పాఠశాలలో జరిగిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఉపాధ్యాయులను స్మరించుకున్నారు. నాటి విద్యాబోధన తోనే నేటి ఉన్నత స్థాయికి ఎదగడం జరిగిందని గురువులను కొనియాడారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉపాధ్యాయులను శాలువాలు జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. 46 సంవత్సరాల అనంతరం విద్యార్థులందరూ కలవడం తమకెంతో సంతోషంగా ఉందని విద్యార్థులను తాము మర్చిపోయిన తమను మాత్రం మర్చిపోకుండా ఆహ్వానాన్ని పలకడం తమకు ఎంతో గర్వంగా ఉందని ఉపాధ్యాయులు అన్నారు. నేటితో అంతం కాకుండా ప్రతినిత్యం ఈ స్నేహం పూర్వ సమ్మేళనం ప్రతినిత్యం ఉండాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. పూర్వపు విద్యార్థుల అపూర్వ సమ్మేళనానికి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికగా మారింది. చిన్న తనంలో ఆడి పాడిన క్షణాలను గుర్తుకు తెచ్చుకుని రోజంతా ఆనందంగా గడిపారు. ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసించిన పదవ తరగతి 1979–80 విద్యా సంవత్సరం పూర్వపు విద్యార్థులు అందరూ ఒకచోట కలుసుకొని ఆనందంగా గడిపారు. అందరూ కలిసి అలనాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. 46 ఏళ్ల తర్వాత కలిసిన వారందరూ వయసు హెూదాను మరచి రారా పోరా అంటూ పగలంతా ఆహ్లాదకర వాతావరణంలో ఆనందంగా గడిపారు. అనంతరం భవిష్యత్తు కార్యాచరణను అందరూ కలిసి నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గీతాంజలి స్కూల్ ఛైర్మన్ వేములపల్లి సుబ్బారావు చిరంజీవి రాములు సంజీవ రెడ్డి అన్నం నిర్మల కోటేశ్వర్ రావు రాఘవేంద్ర రావు రాంచంద్రారెడ్డి విజెందర్ బాబు వెంకటేశ్వర్లు జ్యోతి కళ్యాణీ క్రిష్ణ కుమారి అరుణ పరిమిళ ఉదయ శ్రీ అనసూర్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పాడి పరిశ్రమతో రైతు

# అభివృద్ధికి దోహదం - ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి







**షణ్ముఖ వెలుగు నర్సంపేట ప్రతినిధి జనవరి 13:** గ్రామాల్లో పాడి పరిశ్రమలను వృద్ధి చేసుకోవాలని తద్వారా రైతు అభివృద్ధి చెందుతాడని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. నర్సంపేట పట్టణంలో శాంతి సేన రైతు పర్వస్ సంఘం ఆధ్వర్యంలో పశువుల అందాల పోటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పోటి లలో పాల్గొన్న గేదెలను పాడి ఆవులను అనేక జాతులకు చెందిన పశువులను కుక్కలను కోళ్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పాడి పరిశ్రమ కూరగాయల పెంపకం అంతరించిపోతుందని గ్రామాల్లో ఆర్థిక అభివృద్ధి కోసం పాడి పరిశ్రమ కోళ్ల పెంపకం చేపల పెంపకం వంటి ఉపాధి అవకాశాలను కల్పించుకోవాలన్నారు. చేలలో చేలకల్లో కూరగాయల మొక్కలను పెంచుకోవడం వల్ల కుటుంబాలకు కొంత సహకారం గా ఉంటుందన్నారు. పాలు గుడ్లు కూరగాయలు కోళ్లు వంటి వాటిని ఇళ్లలోనే సమకూర్చుకోవడం ద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం పడదని సూచించారు . అంతరించిపోతున్న సంస్కృతిని శాంతి సేన రైతు పరపతి సంఘం వారు నిర్వహిస్తున్న కార్యక్రమాలు భవిష్యత్తు తరాలకు మార్గదర్శకం అని అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అగ్రికల్చర్ ఏడిఏ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పశువుల అందాల పోటీలో విజేతగా నిలిచిన ఖానా పురం పొట్టేళ్లు



**షణ్ముఖ వెలుగు ఖానా పురం ప్రతినిధి జనవరి 13:** ప్రతి ఏటా శాంతి రైతు సేవా సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలో నిర్వహించే డివిజన్ స్థాయి పశువుల అందాల పోటీల్లో ఖానా పురం గ్రామానికి చెందిన తండ్రి కూతుర్లు జటంగి రాజ్ కుమార్ జటంగి రాజేశ్వరి లకు చెందిన గొర్రె పొట్టేళ్ల కు ప్రథమ ద్వితీయ బహుమతులు గెలుచుకున్నాయి. ఈసందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చేతుల మీదుగా నగదు బహుమతిని అందుకున్నారు. గొర్రె పొట్టేళ్లను అందంగా ముస్తాబు చేసి వరుసగా రెండవసారి ఖానా పురం మండల కేంద్రానికి చెందిన జటంగి రాజ్ కుమార్ కు చెందిన పొట్టేళ్ల కు బహుమతులు పొందడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

### యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు

# చేరాల రోహిత్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు





**షణ్ముఖ వెలుగు కమలాపూర్ ప్రతినిధి జనవరి 13:** కమలాపూర్ మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్ వద్ద యువజన కాంగ్రెస్ కమలా పూర్ మండల శాఖ ఉపాధ్యక్షుడు చేరాల రోహిత్ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది పోటీల్లో మొదటి బహుమతిగా మౌటం లావణ్య(5016). రెండవ బహుమతిగా పిట్టల శ్రీవిద్య (3016). మూడో బహుమతిగా దూలం ప్రవస్తి(2016) నాలుగో బహుమతి మంద అనూష ఐదో బహుమతి కనుకుంట్ల వందన. 6వ బైరి కావేరి 7వ బి .శ్వేత 8వ కే. శృతి 9వ బి. సహస్ర. 10వ అరుణ లు బహుమతిగా చీరలు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి విజేతలకు బహుమతి ప్రదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాలసాని రమేష్ తవుటం రవీందర్ మౌటం కుమారస్వామి నరసింహారెడ్డి నాంపల్లి ప్రభాకర్ యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ధర్మల శ్రీకాంత్ అసెంబ్లీ కార్యదర్శి ఆడేపు శ్రీకాంత్ కమలాపూర్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్ వైస్ ప్రెసిడెంట్ ఏంబడి తేజ ప్రధాన కార్యదర్శి



గలీబ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు..

## ఘనంగా గోధా దేవి

## రంగనాథుల కళ్యాణ మహోత్సవ వేడుకలు

– ముఖ్య అతిథిగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్





**షణ్ముఖ వెలుగు మల్లాపూర్ ప్రతినిధి జనవరి 13:** మల్లాపూర్ మండలంలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గోదా దేవి రంగనాథుల కళ్యాణ వేడుకలను సోమవారం రోజున అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బీజేపీ మండల అద్యక్షుడు గోపిడీ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాల్గొని స్వామి వారికి పుస్తె, మెట్టెలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు అత్యంత వైభవంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణ వేడుకలను వేదోచ్చారణాల నడుమ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ వేడుకలకు అశేష ప్రజానీకం పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ఆరె తెలంగాణ జర్నలిస్టుల

# వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**షణ్ముఖ వెలుగు కమలా పూర్ ప్రతినిధి జనవరి 13:** హనుమకొండ జిల్లా కమలా పూర్ మండల పరిధిలోని దేశరాజు పల్లి గ్రామంలో ఆరె తెలంగాణ జర్నలిస్టుల & వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కోలే దామోదర్ రావు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో పండుగలు సాంప్రదాయాలు కనుమరుగవుతున్న నేపథ్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా తెలుగు సాంప్రదాయం ఉట్టిపడేలా మహిళలు ముగ్గుల పోటీలలో పాల్గొని ముగ్గులు వేయడం ఆనందించదగిన విషయమని అన్నారు. అనంతరం మౌటం కుమారస్వామి మాట్లాడుతూ మహిళల్లో ఉండే సృజనాత్మక శక్తిని బయటికి తీసే కార్యక్రమమే ముగ్గుల పోటీ అని ఆకాశంలో ఉన్న చుక్కల్ని దగ్గర చేయడానికి ఆ దేవుడికి కూడా సాధ్యపడలేదని అలాంటిది మహిళలు నేలపై చుక్కల్ని ఒకే దగ్గర చేర్చి అందమైన ముగ్గులు వేయడం అనేది



వారికే సాధ్యమని, మహిళలు అబలలు కాదు సబల లు అని రూపించారని అన్నారు. మహిళలు వంటింటికి పరిమితం కాదని, ప్రస్తుత రోజుల్లో ప్రపంచాన్ని ఏలే స్థాయికి ఎదిగారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కో ఆర్డినేటర్ తౌటం రవీందర్ మండల మాజీ అధ్యక్షులు గుండపు చరణ్



పటేల్, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దూడ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మీడియా కన్వీనర్ వాసాల శ్రీనివాస్ గ్రామ కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి జ్ఞాపకాలను

## గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్లు

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 13:** మల్లాపూర్ జిహెచ్ఎంసి గ్రౌండ్ లో భోగి పండుగను పురస్కరించుకుని ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభు దాసు లతో కలిసి గాలిపటాలు ఎగురవేశారు.



అనంతరం తన చిన్ననాటి జ్ఞాపకాలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సంక్రాంతి పండుగను ప్రజలందరూ సుఖ సంతోషలతో జరుపుకోవాలని పతంగులను ఎగిరే వేసేటప్పుడు చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని తల్లితండ్రుల సమక్షంలో పతం గులు ఎగురవేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి పొన్నం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





**షణ్ముఖ వెలుగు మేడిపల్లి ప్రతినిధి జనవరి 13:** జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ ఉమ్మడి మేడిపల్లి, భీమారం మండలాల ప్రెస్ క్లబ్ క్యాలెండర్ ను ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో మండల ప్రెస్ క్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజలను నిరంతరం చైతన్య పరుస్తున్న పత్రికా మిత్రులకు ఎల్లవేళలా ప్రభుత్వ సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మండల ప్రజల యొక్క సమస్యలను పత్రికా ముఖంగా ఎల్ల వేళలా తెలియజేస్తూ ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించేలా కృషి చేస్తున్న పత్రికా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చింతకింది లక్ష్మీపతి, ప్రధాన కార్యదర్శి మార్గం మహేష్, ఉపాధ్యక్షుడు పుల్లూరు దేవయ్య, మహమ్మద్ రహీం, కోశాధికారి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు ఎదిలాపురం దయాకర్, పుప్పాల రామ్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆంజనేయులు, పల్లి కొండ గణేష్, బక్కూరి నరేష్, మహమ్మద్ రఫీ, దోమల ప్రేమ్ కుమార్, అందె అశోక్, నీలగిరి ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుడిగా

## మందా జగన్నాథం పోషించిన పాత్ర మరువలేనిది

పెబ్బేరు మండల బిఆర్ఎస్ నాయకులు



**షణ్ముఖ వెలుగు పెబ్బేరు ప్రతినిధి జనవరి 13:** తెలంగాణ ఉద్యమకారుడిగా మందా జగన్నాథం పోషించిన పాత్ర మరువలేనిదని, ఆయన మరణం తెలంగాణకు తీరని లోటు అని పెబ్బేరు మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంట్ సభ్యులు మంద జగన్నాథం మరణం బాధాకరం అని తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంతో పాటు రాష్ట్రంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం మందా జగన్నాథం ఎనలేని కృషి చేశారని,వారి అకాల మరణం రాష్ట్ర రాజకీయాలకు తీరని లోటని అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు గా ఉండి ఎంతో అభివృద్ధి చేసారని మాజీ ఎంపీ డాక్టర్ మందా జగన్నాథం బడుగు బలహీన వర్గాలకు ఎంతో కృషి చేశారని తెలిపారు.ఆయన వల్ల ఎంతో మంది రాజకీయంగా కూడా ఎదిగారని గుర్తు చేశారు.వారి అకాల మరణం దురదృష్టకరమని, మంద జగన్నాథం ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు వనం రాములు, పట్టణ అధ్యక్షులు దిలీప్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, కౌన్సిలర్ లు మేకల ఎల్లయ్య, గోపి బాబు ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విశ్వరూపం, రాజశేఖర్, ఎద్దుల సాయినాథ్, సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్, బాలస్వామి, సందీప్, వెంకటయ్య, సురేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

## నివాసంలో భోగి వేడుకలు

**షణ్ముఖ వెలుగు కాప్రా సర్కిల్ ప్రతినిధి జనవరి 13:** హైద్రాబాద్ గచ్చిబౌలి లోని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి నివాసంలో భోగి వేడుకలకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు,



ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేష్, ముఠా గోపాల్, పాడి కౌశిక్ రెడ్డి, బండారి లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, సీనియర్ నాయకుడు కార్తీక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు భోగి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు

### మ్యాదరి లాజర్ ఆధ్వర్యంలో

# మేడిపల్లి మండల కేంద్రంలో ముగ్గుల పోటీలు

**షణ్ముఖ వెలుగు మేడిపల్లి మండలం ప్రతినిధి జనవరి 13:** మేడిపల్లి మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాదరి లాజర్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు . ఇట్టి పోటీల్లో ప్రతిభ కనబరిచి అందమైన ముగ్గులు వేసి మొదటి బహుమతి పొందిన పూదరి సాహితి 5000/– ఐదు వేల రూపాయల నగదు రెండోవ బహుమతి పొందిన కళ్లెం రోజా 3000/– మూడు వేల రూపాయలు మూడోవ బహుమతి పొందిన గాజంగి మనిషా,1000/– ఆషాడం స్రవంతి1000/–, ఇదుల ప్రత్యూష వేయి రూపాయల చొప్పున బహుమతులు పొందారు. పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథులుగా ఎఎంసి చైర్మన్ మాదం వినోద్ యాదవ్, మేడిపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, బీమారం మండలం కాంగ్రెస్ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, ఎఎంసి వైస్ చైర్మన్ మిట్ట పెల్లి రాజిరెడ్డి, డైరెక్టర్ లు బల్గం రాజేష్, మాజీ సర్పంచ్ లు ఉరుమడ్ల నర్సయ్య,లైశెట్టి గంగాధర్, అంగడి ఆనంద్, మాజీ ఎంపీటీసీ దాసరి శంకర్ మాజీ ఉప సర్పంచ్ లు మార్గం నర్సారెడ్డి, దామెర మమతా , దామెర రాజయ్య, నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జలంధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు,శ్రీపతి దామోదర్,గడ్డం శ్రీనివాస్



రెడ్డి,వేములవాడ గంగరాజాం, బండారి రమేష్, బద్దం వినయ్ రెడ్డి,దశి రెడ్డి,రెవెల్లి గంగాధర్, మార్గం నవీన్, మతీన్, పూదరి రవి, ప్రవీణ్, మ్యాదరి రవి, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాక్సాఫీస్‌ను షేకాడిస్తున్న డాకు మహారాజ్..

# తొలిరోజే కలెక్షన్ల ఊచకోత!

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా నటించిన హై వోల్టేజీ యాక్షన్ ఎంటర్‌టైనర్ డాకు మహారాజ్ సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలైన సంగతి తెలిసిందే. మాస్ మువీలకు కేరాఫ్ అడ్రస్‌గా పేరుగాంచిన యువ డైరెక్టర్ బాబీ కొల్లి, బాలయ్య కాంబినేషన్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ మువీ తొలి రోజు నుంచే బాక్సాఫీస్‌ను షేక్ చేస్తుంది. మరోవైపు పాజిటివ్ రివ్యూలు, మౌత్ టాక్‌తో బాలకృష్ణ సాలిడ్ ఓపెనింగ్స్ మంచి బజ్ క్రియేట్ చేసింది. బాలయ్య వన్ మ్యాన్ షో అంటూ ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. ఈ మూవీ ఫస్ట్ డే బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. డాకు మహారాజ్ ప్రపంచ వ్యాప్తంగా తొలి రోజు ఏకంగా రూ.56 కోట్లు వసూలు చేసింది. ఇక ఈ రోజు ఆదివారం, పైగా పండగా కూడా.. దీంతో థియేటర్లన్నీ కిటకిటలాడిపోతున్నాయి. గాడ్ ఆఫ్ మాసెస్ బాలయ్య దూకుడుకు బాక్సాఫీస్ కలెక్షన్ తో పాటు అన్నిచోట్ల థియేటర్ ఫుల్ ఆక్యుపెన్సీ కూడా నమోదు చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ రోజు కూడా బ్లాక్‌బస్టర్ జోరును కొనసాగిస్తోంది. యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ మువీ సంక్రాంతి సెలవుల్లో బాక్సాఫీస్‌ను మరింత కొల్లగొట్టే అవకాశం ఉన్నట్లు ట్రేడ్ నిపుణులు భావిస్తున్నారు. కాగా అఖండ, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి వంటి వరుస విజయాలతో హ్యాట్రిక్ కొట్టి మాంచి ఊపులో ఉన్న బాలయ్య.. ఇప్పుడు మరో విజయాన్ని తన ఖాతాలో జమ చేసుకున్నాడు. సితార ఎంటర్‌టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్యలు భారీ బడ్జెట్‌తో డాక్ మహరాజ్ మువీని నిర్మించారు. ఇందులో బాలకృష్ణ సరసన ప్రగ్యా జైస్వాల్ హీరోయిన్‌గా నటించగా శ్రద్ధా శ్రీనాథ్ , చాందినీ చౌదరి, ఊర్వశి రౌతేలా, సచిన్ ఖేడేకర్, హర్షవర్ధన్, హిమజ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. ఇక బాలీవుడ్ స్టార్ యాక్టర్ బాబీ డియోల్ ప్రతినాయకుడు (విలన్) పాత్రలో అలరించారు. పాటల మాంత్రికులు థమన్ స్వరాలు సమకూర్చారు. విజయ్ కార్తీక్ కన్నన్ ఛాయాగ్రహణం, రూబెన్ %-% నిరంజన్ దేవరమానే ఎడిటింగ్ అందించారు.




## మన్మథుడు హీరోయిన్ అన్షుపై హాట్ కామెంట్స్ దుమారం..

## డైరెక్టర్ త్రినాథరావు నక్కిన క్షమాపణలు



త్రినాథ రావు నక్కిన డైరెక్షన్‌లో సందీప్ కిషన్ హీరోగా నటిస్తోన్న చిత్రం మజాకా. రీతూవర్మ హీరోయిన్‌గా నటిస్తుండగా.. మన్మథుడు ఫేం అన్షు కీలక పాత్రలో నటిస్తోంది. కాగా టీజర్ లాంచ్ ఈవెంట్‌లో త్రినాథరావు నక్కిన చేసిన కామెంట్స్ ఇండస్ట్రీ సర్కిల్‌లో తీవ్రదుమారం రేపాయి. ఈవెంట్‌లో త్రినాథ రావు నక్కిన మాట్లాడుతూ.. మన్మథుడు సినిమా తర్వాత అన్షు ఈ సినిమాలో నటించడం ఆనందంగా ఉందంటూ.. ఆమె ఫారిన్ నుంచి వచ్చాక సన్నగా ఉందని, కాదమ్మా తెలుగుకు సరిపోదు, కొంచెం అన్నీ ఎక్కువ సైజుల్లో ఉండాలని చెప్పా.. పర్లేదు ఇప్పుడు కొంచెం ఇంప్రూవ్ అయిందంటూ కామెంట్ చేశాడు. ఈ వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవడమే కాకుండా మహిళా కమిషన్ దృష్టికి కూడా వెళ్లింది. త్రినాథరావు వ్యాఖ్యలను సుమోటోగా సీక్వరించిన మహిళా కమిషన్ చైర్మన్ నేరేళ్ల శారద.. త్వరలోనే నోటీసులు జారీ చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో తాజాగా త్రినాథరావు ఎక్స్ వేదికగా క్షమాపణలు తెలియజేస్తూ వీడియో విడుదల చేశాడు. అందరికీ నమస్కారం.. ముఖ్యంగా మహిళలకు, అన్షుకు.. నా మాటల వల్ల బాధపడ్డ ఆడవాళ్లందరికీ నా క్షమాపణలు తెలియజేసుకుంటున్నాను, నా ఉద్దేశ్యం ఎవరిని బాధ కలిగించడం కాదు తెలిసి చేసినా తెలియకుండా చేసిన తప్పు తప్పే మీరందరూ పెద్ద మనసు చేసుకొని నన్ను క్షమిస్తారని కోరుకుంటున్నానన్నారు.

## చేసినా సినిమాలన్నీ యావరేజ్..

# ఒక్క సినిమాతో పాన్ ఇండియాను షేక్ చేసింది



సెలబ్రెటీ ఫ్యామిలీ నుంచి ఇండస్ట్రీలోకి నటిగా అడుగుపెట్టింది. ప్రస్తుతం ఇండస్ట్రీలో భారీ రెమ్యునరేషన్ తీసుకుంటున్న బ్యూటీస్ లో ఆ అమ్మడు ఒకరు. చిన్నవయసులోనే కోట్ల రూపాయిలను సంపాదించింది. అలాగే సోషల్ మీడియాలో నిత్యం గ్లామర్ ఫోటోస్ షేర్ చేస్తూ నెటిజన్స్ మతిపోగొట్టేస్తుంది. ప్రస్తుతం ఈ బ్యూటీ వయసు 27 సంవత్సరాలు. కానీ కోట్ల కొద్దీ ఆస్తిపాస్తులు కూడబెట్టింది. చాలా కాలంగా హిట్స్ లేక సతమతం అయిన ఈ వయ్యారి గతేడాగి పాన్ ఇండియా బ్లాక్ బస్టర్ హిట్ ఖాతాలో వేసుకుంది. దీంతో ఈ బ్యూటీ క్రేజ్ మారిపోయింది. ఒకే ఒక్క సినిమాతో ఏకంగా ఇండస్ట్రీని షేక్ చేసింది. ఇంతకు ఆ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? ఆమె మరెవరో కాదు.. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్. ప్రస్తుతం పాన్ ఇండియా లెవల్లో ఓరేంజ్ ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్న ముద్దుగుమ్మ. హిందీలో విభిన్నమైన కథలను ఎంచుకుంటూ సినిమాలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేకపోయింది. నటిగా అద్భుతమైన నటనకు ప్రశంసలు అందుకున్న జాన్వీకి సరైన బ్రేక్ రాలేదు. గతేడాది యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన దేవర సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా సూపర్ హిట్ కావడంతో ఈ అమ్మడు క్రేజ్ ఊహించని రేంజ్ లో మారిపోయింది. దీంతో తెలుగులో మరిన్ని ఆఫర్స్ క్యూ కట్టాయి. ప్రస్తుతం రామ్ చరణ్ సరసన డైరెక్టర్ బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న మూవీలో నటిస్తుంది. అలాగే దేవర పార్ట్ 2లో నటిస్తుంది. దేవర సినిమా తర్వాత జాన్వీ క్రేజ్ అమాంతం పెరిగిపోయింది. 27 ఏళ్ల వయసులోనే కోట్ల ఆస్తిని కూడబెట్టింది. తల్లి స్టార్ హీరోయిన్, తండ్రి బడా నిర్మాత అయినా కూడా జాన్వీ సొంతంగా సంపాదిస్తూ కోట్లు సంపాదించింది. కొన్ని రోజుల క్రితం ఓ ఖరీదైన బంగ్లాను కొనుగోలు చేసింది. అలాగే ఈ అమ్మడి దగ్గర కాస్ట్లీ కార్లు ఉన్నాయి. అలాగే సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో కుర్రాళ్లకు వెర్రెక్కిస్తుంది.

## అజిత్ కుమార్ విదాముయార్చి ట్రైలర్ అనౌన్స్‌మెంట్ టైం ఫిక్స్!

కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి ఒకటి. ఏకే 62గా వస్తోన్న ఈ చిత్రంలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కాగా అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ట్రైలర్ అప్‌డేట్ ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. తాజా సమాచారం ప్రకారం ఈ మూవీ ట్రైలర్‌ను ఎప్పుడు లాంచ్ చేయబోతున్నారనే దానిపై రేపు క్లారిటీ ఇవ్వనున్నారు. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వస్తోన్న ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్ర పోషిస్తుండగా.. రెజీనా కసాండ్రా మరో కీ రోల్‌లో నటిస్తోంది. ఆరవ్ కీ మరో ముఖ్య పాత్రలో నటిస్తున్నాడు. ఇప్పటికే విదాముయార్చి నుంచి షేర్ చేసిన పోస్టర్లు నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రంలో అజిత్ కుమార్ మరోవైపు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63 కూడా చేస్తున్నాడు. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో వస్తోన్న ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. ఈ మూవీని జనవరి 31న కానీ లేదా ఫిబ్రవరి 7న కానీ విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT NO.51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN: 523225. Mobile: 9494177939, RNI: APTEL 16448. e-mail: rkreport9@gmail.com. E-Paper: shanmukhavelugu.com